# ధర్మసాధని

[బ్రాహ్మసాధనాశ్రమ పక్షమున ప్రతిశనివారము ప్రకటింపబడును.]

ధర్మంచర । ధర్మాత్ పరం నాస్తి । ధర్మః సర్వేషాం భూతానాం మధు.

సంపుటము ౮. సంచిక ౨౯.

కాకినాడ:—శనివారము, ౧౬, జూలై, ౧౯౨౧.

చందా సం॥ రు ౩. విడిసంచిక అ ౧.

## ఓమ్.

సీ॥ "ఈపాపదావాగ్ని నేమిట నార్తును
నీముంజు వాగ్వృష్టి నెగడ దేని?
ఈకష్టపాంబోధి నేరీతి గడతును
నీ సేవ నావ యై నిలువ దేని?
ఈపాతకధ్వాంత మే జాడ జెరుతును
నీ హాసచంద్రిక నిగుడ దేని?
ఈకిల్బిషజ్వర మేభంగి నడతును
నీ దయామృతమును నింప వేని?"

ఆ॥ ఎట్లు నిర్వహింతు? మేలాగు మాలాగు?
కరుణ సేము వేసి, గదియ వేని,
దిక్కెవండు మాకు? దీన చింతామణి!
ఏమి సేయువార మింక నీశ!"

—————

సుఖభోగ నిషేధము.

"సుఖభోగ నిషేధ మెపుడు? ఎప్పుడది ధర్మమునకు బ్రతిబంధమో, లేక యెపుడు దాని సేవించినంతనే యధఃపతన మగునో యపుడు. కావున, నేశాసనముచే, నేయింద్రియ సంయమముచే, నేయాత్మ నిగ్రహముచే, నథవా, యేవిషయ విరాగముచే. నింద్రియసుఖమును బాపమునకు గారణము కానీయకుండ జేయునావో, యదియే సహజ వైరాగ్యము. వైరాగ్యము నెగినపుడే నీవు వైరాగ్యము యొక్క పరిపరిమాణమును గూడ నెరుగుచున్నావు."

—————

## భక్తుని శక్తి.

——:o:——

"భక్తుల భావములయం దెల్లప్పుడు నీశ్వరప్రకాశమును జూచుచుండ గలము. శిశువుచేయు ప్రత్యేక కార్యములయం దెల్ల తల్లి ప్రకాశించుచుండు విధముననే భక్తునియొక్క సమస్త కార్యముల యందును పరమేశ్వరుడు ప్రకాశించుచుండును. భక్తుని ప్రయత్నము లెప్పుడును వ్యర్థములు గావు. ఈశ్వరుడు భక్తుల పిలుపునకు పలుకుచుండును. భక్తుల యాశయములను పూర్ణ మొనర్చును. భక్తుల ఆకాంక్షలను చరితార్థత నొందించుచుండును. ఈశ్వరుడు తనంతట తానే భక్తుల హృదయాంతరాళములయం దధిష్ఠించి యుండును. ఇందువలన భక్తుని ముఖ ద్వారమున ఈశ్వరుని సౌందర్యమును జూడగలము. భక్తుని వాణిగుండా ఈశ్వరవాణిని వినగలము. భక్తుని యంగము నుండి ఈశ్వరుని ప్రేమాసౌరభము నాఘ్రాణింప గలుగుదుము. స్పర్శ మణియగు భగవానుని స్పర్శనము వలన భక్తుని కబ్బు శక్తికి మేర లేదు కదా! భక్తుడు హృదయాంతరాళమునందు పరమేశ్వరుని ధారణ చేసికొని అనుక్షణమును భగవంతునితో కేళి సల్పుచుండుట వలన అనాయాసముగ, కష్టములను, మరణమును తుచ్ఛముగ చూడగలుగుచున్నాడు. మహారాజాధిరాజుల శిరముల నలంకరించు మణిమయ మకుటములను ధూళితో సమముగ జూచి పదతాడనము చేయగల శక్తి మహా భక్తునకు గాక మరి యెవ్వరికి గలదు?"

—————

# మాతృభాష—ధర్మసాధన.

—:౦:—

ఆధ్యాత్మిక జ్ఞానము జన సంఘమునందు ధారాళముగా వ్యాపింపవలయునన్న సకల మత గ్రంథములును మాతృభాషలో నుండుట అత్యంతావశ్యకము. అవ్విధముననే ఆత్మోన్నతికై యేర్పడిన కర్మకలాపములును సాధనములును మాతృభాషలోనే జరుగుట ఆవశ్యకమని వేఱుగా జెప్పనక్కర లేదు. మన మాచరించు నిత్య నైమిత్తిక కర్మలయొక్క భావము మనకు బోధపడదేని అవి యెట్లు మన చిత్త సంస్కారమునకు తోడ్పడగల్గును? కాని యీవిషయమునందును సంస్కృత భాషా వ్యామోహమే హిందూజన సంఘము యొక్క అభివృద్ధికి ముఖ్య ప్రతిబంధకమయ్యెను. బ్రాహ్మణులలో జరిగెడు సకల కర్మలును గీర్వాణమునందే జరుగుచున్నవి. అర్థములస్థులును తమ కట్టి సౌభాగ్యము లేకపోయెనే యని నుండుచున్నారు. సంస్కృతము నభ్యసించువారు విప్రులలో నేమి తదితరులలో నేమి మిక్కిలి సన్నగిల్లిన సంగతి సువిదితమే గదా! దీనిని బట్టి సామాన్యముగా జరిగెడు కర్మలన్నియు అంధప్రాయముగానే జరుగుచున్నవని స్పష్టమగుచున్నది. కేవలము జనులు ఆచారమునకు దాసులై బహువిధ కర్మముల సలుపుచున్నారు. అర్థమెఱుంగకపోయినను ఈ కర్మాచరణము వలన మేలే కలుగునని కొందరు వాదింపవచ్చును. ఇట్టి విశ్వాసముండుట శ్లాఘనీయమే గాని అర్థము తెలిసికొనవలయునని యించుకేనియు ప్రయత్నింపక గతానుగతికముగా నేవో కర్మల నాచరించుట బుద్ధిమంతులయందు మెచ్చుకొనదగినది గాదు. ఎట్టులయినను చేసెడు కర్మలయొక్క తాత్పర్యము బోధపడినప్పుడు వానియొక్క ప్రయోజనమునకు భంగము కలుగునని వాదించువారు పెక్కండ్రుండరని తలంపవచ్చును. కావున ఆత్మోన్నతిని, చిత్త సంస్కారమును వాంఛించువారు కర్మలను దేశభాషలలో నడపుటకు పూనుకొనవలయును. తెలియని భాషలో జరుగునప్పుడు ఒక విధమైన గాంభీర్యము కనుపింపవచ్చును. కాని గాంభీర్యము కొఱకై భావమును బలి యిచ్చుట వివేకలక్షణము గాదు. దేశభాషలలోనికి మార్చినప్పుడు కొన్ని కర్మలు అనగత్యముగా తోచవచ్చును. కొన్నిటిలో తీవ్రములయిన మార్పులు ఆవశ్యకముగా తోచవచ్చును. ఈసంస్కారము లెల్ల వాంఛనీయములే. సంస్కృత భాషాభిమానమును వదలి సకల కర్మలను సర్వజన సుబోధకముగా నుండు మాతృభాషలలో జరుపవలయునని ప్రయత్నము చేయవలసిన యీతరుణమందు బ్రాహ్మణేతరులగు తెగలవారు కొందఱు బ్రాహ్మణులేమో గౌరవమునంతయు చూఱగొనిరని భ్రమపడి కర్మాచరణమునందు వినియోగించు మంత్రముల నేర్చుకొనుటకై విశేష ప్రయాసకు లోనగుచు జన్నిదములను గూడ దాల్చుచున్నారు. ఇది సంఘపు రోభివృద్ధి సూచకము గాదు. భాషకంటె భావమును అధికముగా గౌరవించుటకు ~~ప్రజలు~~ నేర్చుకొనవలయును. ఆబాల గోపాలము సుబోధకమగు రీతిని వివాహాది సమస్త శుభాశుభ కర్మలను చేయుటకు ప్రయత్నింపవలెను. ఒకవేళ బ్రాహ్మణేతరులు చేయు ఈ ప్రయత్నము కొనసాగి మంత్రములను వల్లెవేసి వివాహాదికర్మల జేయింపగల వారు కొందఱేర్పడినను బ్రాహ్మణులవలెనే వీరును ముందు ముందు పూర్వాచార ప్రియులై సంఘోన్నతికి విఘ్నకారులు గాక మానరు. ఇట్టి ప్రతిబంధకము తప్ప వీరి మూలమున సంఘమునకు నట్టి లాభమును కలుగజాలదు. పోనీ వీరైన సంఘమున గౌరవమును బడయుదురా అన్న అదియు నెఱసున్నయని నిర్భయముగానే చెప్పవచ్చును. పండితులకు పూజ్యత కలదు. కాని అర్థము తెలియక యేవో కంఠపాఠము చేసి కర్మల జేయించెడు ఈ పురోహితకోటికి పూజ్యత లేదు. లౌకికు లెప్పుడును వీరిని లాఘవముగానే చూచుచున్నారు. బ్రాహ్మణ సంఘమున గల పురోహితకోటి యొక్క స్థితియే యిందుకు తార్కాణము. కావున బ్రాహ్మణులేమి, బ్రాహ్మణేతరులేమి చేయవలసిన పని దేశభాషలలో కర్మల నాచరింపజేయుటయే. ఇందుకు గీర్వాణ భాషా వ్యామోహము పోవలెను. మత కర్మలయందు మాతృభాషను ప్రయోగించి మాతృభాషకు పూజ్యత నియ్యవలెను. ఈవిషయమునందు గూడ బ్రాహ్మసమాజము దారి చూపుచున్నది. బ్రాహ్మసంఘమున జరిగెడు సకల శుభాశుభ కర్మలను మాతృభాషలోనే జరుగుచున్నవి. సంస్కృతమునం దుండుటచే అర్థము గాక కేవల నా[illegible]ముగా నున్న వధూవరుల వివాహ ప్రతిజ్ఞలు మొదలైనవి మాతృభాషలో చెప్పబడినప్పుడు సుగ్రాహ్యములై తమ గాంభీర్యమును గోల్పోవుటకు మాఱు అపూర్వ గాంభీర్యమును శోభను దాల్చుచున్నవి. మొట్టమొదట కొంత క్రొత్తగానున్నను ఇప్పుడిప్పుడు జనులు బ్రాహ్మవిధానము యొక్క శ్రేష్ఠత్వమును గ్రహించుచున్నారని తోచుచున్నది.

ఈ కర్మల విషయమునందు కంటె మాతృభాషను త్యజించుట వలన కలిగెడు నష్టము ఉపాసనాదుల యందు మిక్కిలి స్పష్టముగ గానవచ్చెడు. విగ్రహారాధన మూలమున ఒక వైపునను అర్థమెఱుగని అర్చనా విధానము వలన మఱియొక వైపునను ఈశ్వర పూజకు అనర్థము తటస్థించినది. ఆరాధన ప్రార్థనములందు సాధకుడు పరమాత్మను సూటిగా కలిసికొనుచున్నాడు. తన హృద్గత వాంఛలను పరమేశ్వరునికి వెల్లడించుచున్నాడు. తన పాపతాపముల ఈశ్వరుని కెఱింగించుచున్నాడు. తన హృదయ గ్రంథులను విప్పి ఆపరాత్పరుని యెదుట బెట్టుచున్నాడు. ఇట్టి వ్యాపారము నందా, అర్థముగాని భాషను ప్రయోగించుట? ఎన్నడైనను ఇట్టి సాధన మూలమున ఆత్మోన్నతి కలుగనేర్చునా? కాని సంధ్యావందనము గీర్వాణభాషలోనే జరుగుచున్నది. అర్థముగాని యిట్టి వందనార్చనములందు గౌరవము తగ్గిపోవుటలో నాశ్చర్యమేమి? కేవలము అట్టి పద్ధతియందు గౌరవము సమయుటయే గాక పూర్తిగా నీశ్వరారాధనయందే లక్ష్యముపోయినది. హిందూ మహాసంఘమునందు ఆధ్యాత్మిక వికాసము కలుగవలయునన్న సుబోధకమగు మాతృభాషలో ఆరాధన ప్రార్థనాదులు జరుగవలయును. ఆత్మ పరమేశ్వరుని కలిసికొనవలయునని సర్వదా వాంఛించుచునేయున్నది. ఆకోరికను వెల్లడించుటకు మాతృభాషయే ముఖ్యమార్గము. బ్రాహ్మసమాజ మీకార్యమును ప్రారంభించి సాగించుచున్నది. మానవుని సకల వ్యాపారములలో మతము ప్రధానము. అట్టి యీవిషయమునందు మాతృభాషను వాడినపుడు నూతనాధ్యాత్మిక వికాసము కలుగక మానదు.

పా. న.

———

# అహింస యెక్కడ?

—:o:—

[శ్రీ కొప్రివ్విడి శేష వెంకట కాశీపతి గారు]

సీ॥ ఘర్లాగు రాళ్లకే పసపుఁ గుంకుమఁ బెట్టి
కోడిపిల్లలఁ బట్టి కోయుచుండ
సంవత్సరాదినే శకునంబని చెప్పి
దున్న పిల్లల బట్టి తునుముచుండ
చీటికి మాటికి వేటపోతు లటంచుఁ
బెంచిన మేకలఁ ద్రుంచుచుండ
జన్మమ్ము లనియెడు సత్కర్మములలోనె
చేగలనుం బట్టి చిత్రవధలఁ.

తే॥ గీ॥ జేయుచుండఁగ భారత సీమయందు
దయకుఁ దావేదో? తెల్పుడీ ధర్మవిధులు
పతికల గూర్చి వ్యాసముల్ వ్రాయఁగానె
హింస తగ్గిన దనుచును నెంచఁ దగునె?

సీ॥ చెవుల కింపుగఁ బల్కుఁ జిన్నారి పిచుకల
సాధనాంతరములఁ జంపుచుండ
నెన్నొ వత్సరముల నిల్లును గడపిన
యాలఁ గనాయుల నమ్ముచుండఁ
దళతళ మను నీట దలలఁ దాచిన మీల
గాలంబులను లాగి కడపుచుండ
ముద్దుబిడ్డలఁ దెచ్చి ముదుసలులకుఁ జూపి
యెంచి వేలకు విక్రయించుచుండ

తే॥ గీ॥ సదము గని పెట్టి యధికమై నట్టి వడ్డిఁ
గట్టి ప్రజలను సంక్షోభ పెట్టుచుండ
సాధు జనులకు నపకృతుల్ జరుగుచుండ
హింసతగ్గిన దనుచును నెంచఁ దగునె?

—

## నిమ్న ప్రబోధ తత్వము.

సావేరి రాగము — రూపక తాళము.

ప॥ మద్యపానము విడిచి పెట్టండి ।
మరియాద నొంచి ॥ మ॥

అ॥ ప॥ మద్యపానము విడిచి పెట్టిన ।
మాన్యులందరు మిమ్ముఁ బిలిచి ।
విద్యచెప్పి బుద్ధి చెప్పి ।
పెద్దవారినిఁ జేయుఁగలరు ॥ మ॥

౧ కల్లు బట్టల శుభ్రపరచండి ।
కుల, కట్టుబాటులఁ దగవుఁ దీర్చండి ।
యెట్టి వేళల జూద మాడక ।
హీనమైనఁ బనులు సేయక ॥ మ॥

౨ పందులను బెంచుటలు మానండి ।
గోవత్సములనే మేప దొడఁగండి ।
మందబుద్ధిని విడిచి చెప్పెడి ।
మాటలో సత్యము గ్రహించి ॥ మ॥

౩ ఉదయముననే నిద్ర లేవండి ।
పెంపొందవ దేవుని భక్తిఁ బాడండి ।
చెదర కుండఁగ మంచివారల ।
చెలిమి చేసిన బాగుపడుదురు ॥ మ॥

—

# సమాచారము.

—:o:—

విదేశవస్త్రము ఈమాసాంతములోగా పూర్ణముగ బహిష్కరింపబడవలెనని గాంధి మహాత్ముడు ఆదేశించుచున్నాడు. అంగళ్లయందు గాని, ఒడలిపై గాని నాటినుండి విదేశపుగుడ్డ యుండ గూడదట.

బొంబాయిలో ఆరుగురు వర్తకులు విదేశపు నూలు, గుడ్డ తెప్పింపమని ప్రతిజ్ఞ గైకొనిరి. మిగిలిన వారింకను నిశ్చయించుకొనలేదు. కలకత్తాలో వర్తకులు కిందమీద పడుచున్నారు.

బొంబాయి రాజధానిలో మద్యము చేయుట, విక్రయించుట, ఎగుమతి చేయుట మాన్పించుటకై ఒక శాసనము శాసనసభలో ప్రవేశపెట్టుటకు ఒక సభ్యుడు తలపెట్టెను.

ఆగ్రా మునిసిపాలిటి వారు తిలకు స్వరాజ్యనిధికి రు ౫౦౦ లు ఇచ్చుటకు తీర్మానించిరి. దీనిని కమీషనరు అంగీకరించినచో తాను సభ్యులపై దావా తీసికొని వచ్చెదనని ఒక ప్లీడరు తెలిపెను.

భోగరాజు పట్టాభిసీతరామయ్య గారు ఆంధ్రరాష్ట్రీయ సభకు అధ్యక్షులుగ నుండవలెనని ఆంధ్ర జాతీయోపసంఘము వారు తీర్మానించిరి.

కృష్ణా పుష్కర దినములలో యాత్రికులకు సేవ సేయుటకు, స్వరాజ్యనిధికి సొమ్ము వసూలు చేయుటకు స్వరాజ్య సేవకసమితి బెజవాడలో నేర్పడినది. దానికి దాసు మధుసూధనరావు గారు అధ్యక్షులు, కాశేశ్వరరావు గారును, లక్ష్మీనరసింహము గారును కార్యదర్శులు, యమ్. రాజు నరసింగరావు గారు సేనానాయకులు.

సహాయ నిరాకరణోద్యమము బర్మాలోను వ్యాపించుచున్నది. శాసనసభలు, పాఠశాలలు బహిష్కరింపబడుచున్నవి. రాజద్రోహ నేరమున అచ్చటి మత గురువు యొట్టమా దండింపబడెను.

రావుబహద్దరు ఎ. పి. పాత్రో గారు సుబ్బరాయలు రెడ్డి గారి స్థానమున మంత్రిగ నియమింపబడిరి.

తిరుచునాపల్లి మునిసిపలు సంఘము వారు గాంధి మహాత్మునికి సన్మానపత్రము సర్పించుటకు తీర్మానించిరి.

—

సత్యమేవ జయతే.

# ధర్మసాధని

శనివారము, జూలై ౧౬, ౧౯౨౧.

## ఆధునిక నాగరికత.

—:-౦-:—

ఈ రోజులలో సామాన్యముగ దేశాలు తెల్లర విమర్శనకు గురియగుచున్న విషయము ఆధునిక నాగరికత. అందు తీవ్రమయిన లోపము గలదనియు, అది సర్వలోక శ్రేయమునకు తోడ్పడక ధనికులు ఇంకను ధనికులగుటకు, అధికులె మరింత యభివృద్ధి గాంచుటకు, అవకాశముల కల్పించుచు దరిద్రులు, అధములు, బలహీనులు అణగారి పోవుటకు సాయపడుచున్నదనియు కొందరు మహనీయులు నిరూపించుచున్నారు. శ్రీ రవీంద్రనాధ ఠాకూరుగారు మన దేశీయులకె గాక పాశ్చాత్యులకును ఈ సత్యము బోధపడుట కొరకు సాగిన మహోపన్యాసములు లోక విదితములు. గాంధి మహాత్ముడును ఆధునిక నాగరికతపై ధ్వజమెత్తెను. ఈ సందర్భమున గాంధి మహాత్ముని హేళన సేయువారి హేళనలకు ప్రత్యుత్తరముగా సి. ఎఫ్. ఆండ్రూసుగారు జూలై మాసపు మాడర్న్ రివ్యూ పత్రికలో వ్రాసిన వ్యాసమునందు ఆధునిక నాగరికతను గూర్చి యిట్లు చెప్పిరి.

"భాగ్యవంతులే మెరు భోగ్యము లనుభవించుచున్నారు. అంత మాత్రముచే బీదల దుర్భరస్థితిని నిర్లక్ష్యము చేయజాలము. ఇది యంతయు ధనస్వామ్య పద్ధతియందలి లోపముగ కనుపించును. ఆ పద్ధతి యున్నంతవరకును బీదల దైన్యము పోవునది కాదు. ఇది యంతయు ఆధునిక సభ్యతయందలి కళంకము. రస్కిను ఇట్లే ఆక్షేపించెను. టాల్‌స్టాయి కూడ నిట్లే నిందించెను. వారే కాదు, సువిచారపరు లందరును ఇట్లే దూషింతురు. రోమెయిను రోలాండు, క్రొపాట్కిను, వేల్సుగార్లును ఇట్లే తలంచుచున్నారు."

ధనస్వామ్యపద్ధతి క్రొత్తగ ప్రపంచములోనికి వచ్చినది గాదనియు, పూర్వము ఈజిప్టు, రోమ్, తురుష్క సామ్రాజ్యములును ధనస్వామ్య పద్ధతి ననుసరించి విజృంభించె ననియు, వాని బారినుండి ప్రజలను తప్పించుటకె మోసెను, క్రీస్తు, మహమ్మదు ఆయా దేశములకృషి సలిపిరనియు, ఆ మహాత్ములు గావించిన కార్యమునె యీ కాలమున గాంధి మహాత్ముడు గావించుచున్నాడనియు ఆండ్రూసుగారు ఆ వ్యాసమున నిరూపించిరి. ఒకరో, ఏ కొందరో మిగిలిన వారిని వశపరచుకొనియో, నాశమొందించియో వృద్ధి నొందజూచుట కేవల స్వార్థపరత్వమె యనిపించుకొనును. స్వార్థపరత్వము మానవ ప్రకృతిలోనె యున్నది. దానిని రూపుమాపి సర్వమానవ సమానత్వము నెలకొల్పుటయె యుగ యుగాంతరముల నుండి పొడసూపు మతోద్యమముల లక్ష్యము. మానవశక్తి వికాసము ఆధునిక నాగరికతయందు గాన్పించుచున్నదని యంగీకరింపక తప్పదు. కాని అది చాలవరకు స్వార్థమునకు వినియోగ పడుచున్నది. మానవుల దృష్టి స్వార్థము నుండి ధర్మము వైపునకు, ప్రపంచమునుండి ఈశ్వరుని వైపునకు మరల్ప వలసిన యావశ్యకత ఈ కాలములోను విశేషముగ గలదని నవ నాగరికతను జూచి మురియు వారు గమనింతురు గాక!

———

ఆదిపూడి సోమనాధరాయుని విన్నపము:—

ఆంధ్ర మహాశయులారా!

చెన్నపురిలోని రాణిమేరీ కళాశాలలో నా పుత్రికను జదివించుచు నేను నామిగత జీవితమును దేశోద్ధరణమునకు గావలసిన నానావిధ సంస్కరణములను గూర్చి యాంధ్రదేశ మంతంతట నుపన్యసించుటలో నుపయోగింప దలచినాడను. నా కుటుంబ భరణమునకు మాసమునకు ౧౫౦ రూప్యములు గావలసియున్నవి. మాసమునకు ౫ రూప్యములు విరాళమీగల ౩౦ యాంధ్ర మహాశయులు లభించిరేని నేను స్వతంత్రముగా దేశసేవ జేయగలుగుదును. అట్టి మహాశయు లెవ్వరేని నుండిన నాకు దోడ్పడి నన్ను గృతార్థుని జేయుదురు గాక.

విధేయుడు, ఆ. సోమనాధరావు.

౬౭ నాలెవీధి, మైలాపూర్, మద్రాసు.

[గొప్ప వక్తలును పండితులును అగు సోమనాధరావుగారు దేశసేవకై పూనుట శ్లాఘనీయము. ఆంధ్రులు వారికి వలసిన ప్రోత్సాహ మొసంగుదురని నమ్ముచున్నాము. ధ. సం.]

———

**ధర్మవర మాధ్యమిక పాఠశాల, పంచమ విద్యార్థులు:-**

గడచిన నెల ౨౭ వ తేది సోమవారము నాటి యుదయము ధర్మవరము నందలి హైందవ మాధ్యమిక పాఠశాలలో జదువుటకై పంచమ విద్యార్థులార్గురు వచ్చిరి. పురజనులీ యుదంతము దెలిసికొని యొక పంచమ విద్యార్థులను బాఠశాలలో బ్రవేశపెట్టుట దాని క్షేమాభివృద్ధులకు భంగకారణముగ నుండునేమో యని సంశయించి ప్రధానోపాధ్యాయులతో విషయమై జనుల యుద్దేశమును దెలియ గోరిరి. నూటికి దొంబది యొక్కటి వంతున బాలురు పంచమ విద్యార్థులను జేర్చుకొన గూడదనియు నట్లు చేసినచో మేము మా బాలకుల నాబడికి బంపుట లేదనియు వ్రాసిరి. ప్రధానోపాధ్యాయులు వాని నన్నిటిని మండల సభాధ్యక్షులకు బంపుచు నా విషయమును గూర్చి వారి యభిమతము నర్థించిరి. పాఠశాలలో దప్పక పంచములను జేర్చుకొన వలసినదనియు నదే కారణముగా పురజనులు తమ బాలురను బడికి బంపనిచో దానిని దీసి వేయుటకు సంసిద్ధులమై యున్నామనియు మండల సభాధ్యక్షులు వ్రాసిరట. ఈ నెల ౬ వ తేది యుదయము పంచమ విద్యార్థులు పాఠశాలలో బ్రవేశించినారు. అది చూచి పంచమేతర బాలకులలో జాలమంది యిండ్లకు బోయిరి. పంచమ బాలకులు తమ్ము బాఠశాలలో జేర్చుకొనువరకు నెనిమిది దినములు బడి వెలుపల చెట్ల దిగువ వేచియుండిరి. ౬ వ తేది మధ్యాహ్నమున పంచమేతర విద్యార్థులు నూటికి పది వంతున బడికి వెళ్ళియుండిరి.

ధర్మవర విలేఖరి.

# ఆంధ్ర బ్రాహ్మమండలి వారి పక్షమున జరుపబడిన సం ౧౯౩౧ రపు బ్రహ్మజ్ఞాన పరీక్షల *ఫలితములు.

———:o-:o--:o-:o:———

## మొదటి తరగతి.

| పేరు. | విలాసము. | బహుమతి మొత్తము. |
|---|---|---|
| 1 అరిపిరాల వెంకట రామచంద్రరావు | ఇంటర్మీడియేట్ సీనియరు క్లాసు కాకినాడ. | రు 25-0-0 |
| 2 జాస్తి సాంబయ్య | ఇంటర్మీడియేట్ జూనియర్ క్లాసు గుంటూరు. | 12-8-0 |
| 3 పుల్లెల శ్యామసుందరరావు | ఇంటర్మీడియేట్ సీనియరు క్లాసు విజయనగరము | 12-8-0 |

## రెండవ తరగతి.

| | | |
|---|---|---|
| 1 యల్లాయి సన్నయ్య | బరంపురము | రు 20-0-0 |
| 2 గోగులపాటి సత్యభామ | గుంటూరు | 10-0-0 |
| 3 ఉపమాక సత్యనారాయణ | ౫ వ ఫారము పిఠాపురము | 5-0-0 |
| 4 జయంతి బ్రహ్మానందరావు | ౬ వ ఫారము బరంపురము. | 5-0-0 |
| 5 కోలచల సుబ్బారావు | ౫ వ ఫారము విజయనగరము. | 5-0-0 |
| 6 పెద్దాడ వెంకట సత్యనారాయణ | ౫ వ ఫారము గుంటూరు. | 5-0-0 |
| 7 మాడరెడ్డి ఆందాళ్ళ తాయారమ్మ | బెజవాడ. | (అదను) రు 5-0-0 |

కాకినాడ,
౧౩-౭-౩౧.

వేమూరి రామకృష్ణరావు,
పరీక్ష సంఘ కార్యదర్శి.

* షరా:— ఇందలి ప్రశ్నలు తరువాతి పుటలో ప్రచురించబడినది.

# బ్రహ్మజ్ఞాన పరీక్ష ప్రశ్నలు.

——:o:——

## HIGHER GRADE.

(1) భగవద్గీత : ద్వాదశాధ్యాయము.

(2) The Religion of the Brahma Samaj, by Babu Hem Chandra Sarkar, M A.

(3) Words of the Master, (Selected Precepts of Sri Ramakrishna) Compiled by Swami Brahmananda.

*N. B. Answers to be in English.*

I. What is the teaching of the Bhagavad-Gita as to the several stages in the attainment of devotion? *or* Quote, or give carefully the substance of, the verses in the Gita which describe the class of persons dear to the Lord

II. How does Sri Ramakrishana Paramahamsa show that youth is specially favourable for the cultivation of religion? *or* Summarise his teaching in answer to the enquiry, 'Is it possible for a householder to be devoted to God?'

III. (a) In the case of any *two* of the following, state the truths illustrated through them by Sri Ramakrishna:— 1. Man is like a pillow-case. 2. The snake has poison in its fangs but it is none the worse for it. 3. The camel is fond of thorns and will not forbear from eating them, blood trickling down its mouth, notwithstanding. (b) Give the illustrations employed to convey any *two* of the following lessons:— 1. Money flows out freely through the fingers of 'the Free', nothing being retained in their hands. 2. Many good sayings are to be found in the Sacred Books; but the mere reading of them will not make one spiritual. 3. The man who has not found God is full of vain disputations about Him, but he who has seen Him silently enjoys the bliss divine.

IV. Sketch briefly *either* Rajah Rammohan Roy's qualifications to be the prophet of a new world-relegion *or* Maharshi Devendranath Tagore's services to the Indian Theistic Movement

V. Write a short note on *either* of the following:— 1. God as both personal and impersonal. 2. Worship: what it is and what it is not.

VI. (a) How would you distinguish Theism from Deism? (2) Define briefly the social ideal of Liberal Religion.

VII Explain clearly the full significance of any *fou* of the following propositions:— 1. Science is the hand-maid of religion. 2. The individuality of man is the axiom as well as the postulate of all religion. 3 Scripture does not make truth but truth makes scripture. 4. God is our highest proof of a future life. 5. The old theologians have first created a gulf between God and man and then made themselves busy searching for a means of bridging over it.

———

## LOWER GRADE.

(1) బ్రహ్మమతము. (శ్రీ పాలపర్తి నరసింహముగారు.)

(2) ఈశ్వరాస్తిత్వ ప్రమాణములు & బ్రహ్మధర్మ సిద్ధాంతములు. (శ్రీ పాలావఝ్ఝుల లక్ష్మీనారాయణగారు.)

(3) రామమోహన తారావళి (శ్రీ తేకుమళ్ళ రాజగోపాలరావుగారు. బి. ఏ.)

*N. B. Answers to be in Telugu or in English.*

1 (1) ఈశ్వరుఁడు ప్రమాణాతీతుఁ డనుట యెంతవఱకు తగును? (2) కారణవాద ప్రమాణమును నిరూపింపుఁడు. లేదా, జడ ప్రపంచము ఉద్దేశపూర్వకముగా నడుపఁబడు చున్నదనుటకు నిదర్శనములు చూపుఁడు.

2 (1) 'ఏకం రూపం బహుధా యః కరోతి'—అను వాక్యమును విస్పష్టము చేయుఁడు. లేదా, ఈశ్వరుని 'శుద్ధమ్' అనుటలో నేమి భావము? (2) ఈశ్వరుఁడు సగుణుఁడా? నిర్గుణుఁడా?—పరిశీలించునది.

3 ఉపాసనయొక్క యవసరమును సూచించుచు, అందలి యంగములను వివరింపుఁడు.

4 మతమునకును నీతికిని గల సంబంధ మెట్టిది? లేదా, మతమునకును ప్రకృతిశాస్త్రమునకును గల దన్న వైరుధ్యమునకు పరిహార మార్గ మెట్లు?

5 ఏ యొక్క దానినో కేవల ప్రమాణగ్రంథ మనుటలో బాధకము లెవ్వి? మత గ్రంథములవలని యథార్థ ప్రయోజనము లేవి? లేదా, అవతారవాద మనునది బయలు వెడలుటకుఁ గారణమేమి? అందులకుఁ గొన్ని యాక్షేపములను జేర్కొనుఁడు.


6 ఆత్మ నాశరహితమని సిద్ధాంతింపుఁడు. లేదా, పాపమన నేమి? అది క్షమింపఁబడుట యన నేమి? ఇందులకు నియమము లెవ్వి?

7 మతమునకును సంఘ సంస్కరణమునకును గల సంబంధమును దృష్టాంత సహితముగ వివరింపుఁడు. హిందూ స్త్రీల విషయమున నెట్టి సంస్కారము లవసరములు?

8 రామమోహనుఁడు నెలకొల్పిన మత సంస్కారములను సంగ్రహముగాఁ దేటపఱుపుఁడు.

———

## Wrist Watches.



రిష్టు వాచీ, లేక, చేతికి ధరించు గడియారము. మంచిరకము "సిలెండరు" వాచీ నిక్కెలు

| | |
|---|---|
| వెండిది 12" సైజు | రు. 6-8-0 |
| డిటో 10" సైజు చిన్నది | 9-0-0 |
| రాత్రిలు చీకటిలో కన్పించు "రేడియమ్" చేతిగడియారము | రు. 7-8-0 |
| డిటో లీవరు గడియారము 10 కెంపులు గలది | ,, 20-0-0 |
| డిటో 15 కెంపులు కల లీవరు రిష్టు వాచి | , 25-0-0 |

## చలువ జోళ్లు.

——(§)——

| | |
|---|---|
| నాలుగు అద్దములు గల మబ్బురంగు జోడు | రు. 6-8-0 |
| డిటో. రెండవ రకము | ,, 5-0-0 |
| డిటో. క్రోగ్రోఫిల్ అద్దములు | ,, 7-0-0 |
| ప్రక్కలను "వల్కనైటు" బిళ్లలును మబ్బురంగు అద్దములును గల "లారెన్సు & మేయో" కంపెనీ వారి "Amulet" | ,, 7-8-0 |

క్యాటలాగులు పంపబడును.

వలయువారు:—

యం. హెచ్. రావు అండుసన్సు,

కాకినాడ. (అని వ్రాసికోవలెను.)

## కేసరి—పత్త్రత్రయము.

### లోధ్ర.

గర్భాశయ రోగనివారిణి.

స్త్రీలకు గలుగు ఋతుశూల, బహిష్టు కాకుండుట, అకాల బహిష్టి, మైలజాస్తిగాను, తక్కువగాను పోవుట, కుసుమరోగము, సంతానహీనత, రక్తహీనత, మలబద్ధకము, సూతికావాతము, కీళ్ళనొప్పులు, అరికాళ్ళు, అరచేతులు మంట మొదలగు స్త్రీసంర్మ వ్యాధులను కుదుర్చును. 24. ఔ రు. 5. 12 అవున్సుల బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

### అమృత.

రక్తశుద్ధి ద్రావకము.

ఇది రక్తహీనత, మలబద్ధకము, అజీర్ణము, కీళ్ళనొప్పులు, సోమరితనము, మేహవ్రణములు, ఋతుసంకటములు, విస్ఫోటకము, కడుపుబ్బు మంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతి యుక్తమునకు తేజస్సును యిచ్చును. 24. అవున్సులు రు. 5 12అవున్సులు బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

### అర్క.

సర్వజ్వర నివారిణి.

వాత, పిత్త, కఫ, విషము, సన్నిపాతకొండ, మన్యసమస్త జ్వరములు జ్వరబిళ్ళ విషపడిశ మహాశ్చర్యముగ కుదుర్చును. 6 అ రు 2-8-0; 3 అ రు 1-8-0; 1 అ 0-8-0.

కేసరికుటీరం, ఆయుర్వేద ఔషధశాల,

ఎగ్మోర్, మదరాసు.

## P. SUBBA ROY.

**Ayurvedic Pharmacy,**

*Sri Venkatesa Perumal koil Sannithy,*

TANJORE.

## పి. సుబ్బరాయి.

ఆయుర్వేద ఔషధశాల,

శ్రీవెంకటేశ పెరుమాళ్ళు సన్నిధి, తంజావూరు.


15. మైలైకస్తూరి:—అతి అద్భుతమయినది. కాశ్మీర్ దేశమునుండి రప్పించబడినది. మావద్ద సదా దొరుకును. తులం 1 కి రూప్య 48. చిల్లరలో 1 రూప్య కక్కువకు ఇవ్వబడను. వి. పి. శెలవులు 8 ప్రత్యేకము.

16. తేలుకుట్టునుమందు:—ఈమందును కుట్టినచోట చరిమితే తక్షణమే విషము దిగి సహించలేని బాధను తొలగించును. అందరును ఆశ్చర్యపడి ఆనందము బొందుదురు. సీసా 1 కి అ 4. వి. పి. శెలవు 1 మొదలు 12 సీసాలవరకు అ. 8 ప్రత్యేకము.

ఒకేసారి 12 సీసాలకు తక్కువలేకుండ తేలుమందు కొనువారికి డజను ఒకటికి రూప్య 2. అ 8, చొప్పున యివ్వబడును. తేలుమందుకు మాత్రమే తప్ప యితరమందులకు ఈలాటి యేర్పాటు ఇవ్వబడదు.

17. మేహవ్రణమునకు మందు:—దీనిని తెల్లగుడ్డలో చరిమి రణముల మీద వేసిన యెడల యెటువంటి రణములను ఆర్పును. దీనివెల సీసా 1 కి అణాలు 8, 1 మొదలు 3 సీసాలవరకు వి. పి. శెలవు అణాలు 8 ప్రత్యేకము.

### బొల్లికి మందు.

పైన వ్రాయవలసినది. ఒకసారము వాడిన తప్పక గుణమిచ్చును. మంటయుండదు. మెల్లగా పనిచేయును. అన్ని తత్వములకు సరిపడును. ఒక సీసా ఖరీదు రు 2—0—0. 1 మొదలు 3 సీసాలవరకు వి. పి, చార్జి 8 అణాలు అధికము. మావద్ద దొరకు ఆయుర్వేద ఔషధములయొక్క కేటలాగు కోరువారికి ఉచితముగా పంపబడును.

# అమృతాంజనము.

## సుందరమైన 1921 ఉపయోగమైన

## క్రొత్తక్యాలండరు

విక్రియమునకు సిద్ధముగనున్నది.

క్యాలండరు వెల 1 కి 0=4=0 వి. పి. ఖర్చులు సహా 0=6=0

వేగటనె వ్రాసుకొనవలయును.

| లామర తైలము | పండ్లపొడి | మోహినీ తైలము |
|---|---|---|
| డబ్బి 1 కి, 0=6=0 | డబ్బి 1 కి, 0=2=0 | సీసా 1 కి, 0=12=0 |

## అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.

దగ్గు, శైత్యము, పడిశము, రొమ్ము పడిశము, తలనొప్పి, వాయువు నొప్పులు, పోట్లు, బెణుకులు, బిళ్లలు, మొదలగు నొప్పులకు దివ్యామృతము.

చక్కని డబ్బీతో సహా వెల రూ. ౦-10-0. డజను 1 కి రూ. 6-0-0 పోస్టు ఖర్చులు వేఱు.

## అమృతాంజనము డిపో,

౧౦౯, ఫేరిరోడ్డు, ఫోర్టు, బొంబాయి, ౬, తంబుశెట్టివీధి, మదారాసు.



శ్రీమాన్ వైద్యరత్న పండిత
డి. గోపాలాచార్లుగారు స్థాపించిన

## ఆయుర్వేదాశ్రమము.

41, ఆచారప్పన్ వీధి. జార్జిటవున్, మదరాసు.

ఇందు, మామూలురీతిగా మందులు విక్రయింపబడును.

ప్లేగు, కలరా, ఇన్‌ఫ్లుయెంజా మున్నగు వ్యాధులకును. ఇతరేతర వ్యాధులకును మందులు దొరకును.

వ్యాధివివరములను వ్రాసిన, మందులు నిర్ణయించి పంపబడును.

కోరువారికి క్యాటలాగు ఉచితము.

ఎన్. మాధవమీనన్ (ఆయుర్వేదాచార్య)

తంతి విలాసము § డి. దేశికాచార్యులు,
'పండిట్', మదరాసు.' § జాయింటు ప్రొప్రయిటర్లు.



## కేనోపనిషత్తు.

——:§:——

ఆంధ్ర పద్యకావ్యము.

శ్రీ ఆదిపూడి సోమనాధరాయ కవి విరచితము.

ఈ క్రింది విలాసమునకు రు ౦-౧-౬ పోస్టు బిళ్లలు పంపిన, పుస్తకము పోస్టుద్వారా పంపబడును.

"ధర్మసాధనీ కార్యస్థానము."

కాకినాడ.



**Reg. No. M. 1094.**

**The Dharma Sadhani, Cocanada.**

(Printed and Published by K. Hanumanta Rao, at the Dharma Sadhani Press, Cocanada.)


V. P. *Rs.* *As.* To M. R. Ry.

61 Jayanti Gaganna garu B. A., L. T.,
Head Master, V. H. School,